# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 220 ఆదివారం 19- 04 - 2026 పేజిలు : 4 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## సత్తెనపల్లి పోలీస్ ఆధ్వర్యంలో

# మహిళా భద్రత కోసం అవగాహన సదస్సు

**ముఖ్య అతిథి - ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి ప్రియదర్శిని.**

**సత్తెనపల్లి నియోజకవర్గం( మున్సిపాలిటీ ) 18 ఏప్రిల్ 2026 సీనియర్ జర్నలిస్ట్ ఎం.వి. రవి**




**సత్తెనపల్లి పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో మహిళ భద్రతకోసం కలిసి కార్యక్రమం ప్రగతి కళాశాల విద్యార్థనీలకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం స్థానిక కాకతీయ కల్యాణ మండపంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జ్ పి ప్రియదర్శిని హాజరయ్యారు.**

ఈ సందర్భంగా సివిల్ జడ్జ్ ప్రియదర్శిని మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలు వయసులో ఉన్న విద్యార్థిని విద్యార్థులు స్టూడెంట్స్ ఆలోచనలు ఎలా ఉన్నాయో అడిగి వివరాలు తెలుసుకున్నారు. మీ ఆలోచనలతో పాటు క్రమశిక్షణ కలిగి గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ దేశానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా కష్టపడి చదవాలని అన్నారు. మీరు అందరూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను క్రమశిక్షణతో వింటూ విద్యనభ్యసిస్తే కలెక్టర్లు, లాయర్లు, డాక్టర్లు, పోలీసులు,జడ్జిలు రకరకాల ఉద్యోగలు సాధిస్తారు అన్నారు. ప్రభుత్వం మంచి స్కూల్స్, కాలేజీలు తోపాటు అధ్యాపకుల తీసుకొని వచ్చారని గుర్తు చేశారు. మీరు ఏం చదువుకోవాలి అనే విషయాన్ని భయపడకుండా ఎప్పటికప్పుడు మీ తల్లిదండ్రులకు తెలియపరుస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు చెప్పే పాటలను శ్రద్ధగా వింటూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని కోరారు.ఈ విధంగా కాకుండా విద్యార్థులు, కాలేజ్ స్టూడెంట్స్ ఎక్కువగా ఫోన్ చూడటం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం దెబ్బ తినటంతోపాటు చదువు, సామాజిక జీవన పై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ఫోనులు వాడటం వలన లాభాలు ఎంత ఉంటాయో నష్టాలు అంతే ఉంటాయి అని చెప్పారు .నిరంతరం ఫోన్ వాడటం వలన తలనొప్పి నిద్రలేని సమస్యలు వచ్చి చదువు తగ్గి మీ బంగారు భవిష్యత్తు పాడైపోయే అవకాశం చాలా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండ ఫోన్ వాడటం వల్ల పోకీరిలు పరిచయమై ప్రేమించాలంటూ వెంటపడుతూ మిమ్మల్ని పూర్తిగా అరెస్మెంట్ చేస్తూ ఉంటారు. మీరు కనుక అవకాశం ఇస్తే మీ జీవితం నాశనం చేయటంతో పాటు మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేస్తారు అన్నారు. ఎవరైతే అపరిచితులు మిమ్మల్ని ఇబ్బంది పెడతారో భయపడకుండా వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ వాళ్లకు కంప్లీట్ ఇవ్వాలి అని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల భద్రత కోసం తీసుకువచ్చిన శక్తి యాప్, దిశా యాప్ ద్వారా లేదా 112 చరవాణి ద్వారా పోలీస్ వాళ్లకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో ఆడబిడ్డలపై జరుగుతున్న అఘాయిత్యాను ఎలా ఎదుర్కోవాలి,చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టం కచ్చితంగా పిల్లలకు తెలియపరుస్తూ వారిని పెంచే విధంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అప్పుడు వాళ్లు ఉన్నతమైన స్థానానికి వెళ్తారని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరసరావుపేట సత్తెనపల్లి డి.ఎస్.పి మేదరమెట్ల హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.




ఆడపిల్లలు సమాజంలో ఎలా ఉండాలి ? ఎలా బ్రతకాలి?సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి? అనే ఈ అవగాహన సదస్సు ద్వారా కొంతమేరకు దిశ నిర్దేశం తెలుస్తుంది అని ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టారు అన్నారు. మీకు ఏదైనా సమస్య వస్తే భయపడకుండా మా దృష్టికి తీసుకుని రండి పోలీస్ శాఖ ఎప్పుడు మీకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క ఆడబిడ్డ ఆత్మగౌరవం కాపాడటమే మా పోలీసుల కర్తవ్యం అన్నారు. పదవ తరగతి జీవితానికి తొలిమెట్టు అయితే అక్కడ నుంచి క్రమశిక్షణతో మీరు చదివే పై చదువులు మీ ఎదుగుదలకు ఒక మార్గం చూపిస్తుంది అన్నారు. ఆ రోజుల్లో వీధి దీపాలు కింద చదువుకొని తల్లిదండ్రులను గౌరవిస్తూ గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినటం వలన ఈరోజు డీఎస్పీగా ఉండగలిగానని అన్నారు. ఇప్పుడు అలా కాదు ప్రభుత్వం మీరు చదువుకోడానికి అధ్యాపకులతో పాటు మంచి వనరులు తీసుకుని వచ్చింది అన్నారు. పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే దానికి బలమైన కారణం చదువు మాత్రమే అన్నారు. మీ ఏకాగ్రత చదువు తప్ప ఫోన్ మీదకు ఎల్లకూడదని చెప్పారు. దేనికంటే ఈ ఫోన్ వల్ల ఆడపిల్లల జీవితం నాశనం అవుతుందని తెలిపారు. పోకిరీలు మాయమాటల్లో పడి తల్లిదండ్రులను ఎదిరించి మీ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారు . మీ ప్రమేయం లేకుండా ఎవరు మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన భయపెట్టిన భయపడకుండా పోలీస్ శాఖకు తెలియపరచినట్లయితే వాళ్లని అరెస్ట్ చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం మహిళ భద్రత కోసం అనేక చట్టాలను తీసుకుని వచ్చిందన్నారు, ఆడ బిడ్డల పై అఘాయిత్యానికి పాల్పడిన మానవ మృగాలకు ఫోక్సో కేసును మరింత కఠిన తరం




చేసిందన్నారు. ప్రతి ఒక్క మహిళ భయపడకుండా ఉండటం కోసం మన ప్రభుత్వం మంచి టెక్నాలజీ తో శక్తి యాప్ తీసుకొచ్చింది అని అన్నారు. ప్రతి ఒక్కరూ శక్తి యాప్ దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. ఈ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వలన మీకు ఎప్పుడు ఆపద సంభవించిన వెంటనే యాప్ ఓపెన్ చేసి రెండుసార్లు పోను ఊపినట్లైతే తక్షణమే మీరు ఉన్న లొకేషన్ పోలీస్ శాఖ చేరవేస్తుందని అన్నారు. దీనిద్వారా కొంత సమయంలోనే లొకేషన్ చేరుకొని మిమ్మల్ని కాపాడటం జరుగుతుందని తఅన్నారు.ఒక్కరు సోషల్ మీడియాకు బానిసలై మీ బంగారు భవిష్యత్తుని వినాశనం చేసుకోవద్దని తెలిపారు. చాలామంది సోషల్ మీడియాను చూస్తూ డ్రగ్స్ కి అలవాటు పడిపోతున్నారు ముఖ్యంగా మగవాళ్ళతోపాటు ఆడవాళ్లు కొంతమేరకు అదే బాటలో ప్రయాణిస్తూ ఉన్నారు. దయచేసి డ్రగ్స్ తీసుకోవడం ఎంత తప్పో సరఫరా చేయడం అంతే పెద్ద తప్పుఅని ఈ సందర్భంగా అన్నారు.ఇటువంటి ఆశలకు బానిస కాకుండా కష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్తుకు పునాదియాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగనవాడి సి డి పి వో శ్రీలత, సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ డాక్టర్ భాగ్యమ్మ,కృష్ణవేణి కళాశాల కరస్పాండెంట్ వీరవల్లి సుజాత, సత్తెనపల్లి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ఫాతిమా మాట్లాడారు. ఈ కార్యక్రమం అనంతరం మహిళలంతా సివిల్ జడ్జి ప్రియదర్శిని ను శాలవాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టౌన్ సి ఏ నాగమల్లేశ్వరరావు ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది, మహిళలు కాలేజీ స్టూడెంట్స్ పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.





మహిళా అభివృద్ధి కార్డ్స్ సంస్థ లక్ష్యమని అది విద్య ద్వారా సాధ్యమైద్దని వెడ్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం స్వర్ణలతాదేవి. మహిళా కళాశాల తల్లిదండ్రుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. ఆమె ప్రసంగం కొనసాగిస్తూ నేటి సమాజంలో విద్య లేకపోతే మనుగుడా లేదని ప్రభుత్వ పథకాలు సాధించుకొని ఆర్థిక అభివృద్ధితోపాటు విద్యా రంగాల్లో పిల్లలు కృషి చేయాలని ఆమె అన్నారు. నేడు క్రిస్టియన్ ఉమెన్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, ఉత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాల్లో 90% విజయం సాధించిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాలలో 2026 సంవత్సరంలో మంచి ఫలితాలను సాధించిన విద్యార్థినిలను వారి యొక్క తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ఎం సత్యవాణి మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ 33 సంవత్సరాలుగా మహిళ విద్య కోసం కృషి చేస్తున్నామని వేల మంది విద్యార్థులకు నర్సింగ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ ఒకేషనల్ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. తమ కళాశాలలో విద్య తో పాటు నైతిక విలువలను అందిస్తున్నామని ఆమె అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డి.ప్రశాంతి, కె.దీనమ్మ, కళాశాల సూపరింటెంట్, జి.రవి, కార్డ్ సంస్థ బాలబాట డిప్యూటీ డైరెక్టర్ టి అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## చీరాల ఆర్డీవోకు దళిత మహాసభ వినతి పత్రం



**చీరాల, ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్):** దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ ఆధ్వర్యంలో చీరాల ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలోని జెండా స్కూల్ రోశయ్య కాలనీ సమీపంలో ఉన్న కొంత భూమి, అలాగే మరింపేట ప్రాంతంలో ఉన్న భూమిని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆ ప్రాంతాల్లో ఇళ్లు లేక ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్న నిరుపేదలు ఉన్నప్పటికీ, వారికి ఇంటి పట్టాలు మంజూరు కావడంలో స్థానిక నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. వెంటనే అర్హులైన పేదలకు ఇంటి పట్టాలను మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. అనంతరం చీరాల ఆర్డీవోను కలిసి తమ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మల్లెల బుల్లిబాబు, స్థానిక పేద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర చెరువులు ప్రక్షాళన.

### తుంగపాడులో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు.



**క్రైమ్ కౌంటర్ : రొంపిచర్ల ప్రతినిధి.(జి ఎంకె.గాంధీ)-** నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల మండలం తుంగపాడు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర చెరువులు ప్రక్షాళన మరియు పునరుద్ధారణ ప్రణాళికలు,సమీక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. చెరువుల శుభ్రత,నీటి నిల్వ సామర్థ్యం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ఆధ్వర్యంలో ఈ సమీక్ష జరిగింది. కార్యక్రమంలో చెరువుల ప్రక్షాళన, పునరుద్ధారణకు సంబంధించిన వివిధ ప్రణాళికలను ఎమ్మెల్యే సమీక్షించారు. అధికారులు సాధ్యాసాధ్యాలు, అంచనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ చెరువులు ప్రజల జీవనాధారం అని, వాటి సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తుంగపాడు గ్రామంతో సహా నియోజకవర్గంలోని అన్ని చెరువులు సకాలంలో పునరుద్ధరించి, వ్యవసాయం, తాగునీటి అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, గ్రామవాసులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎస్పీ అభినందనలు





**చీరాల, ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్):** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న మహిళా మిస్సింగ్ కేసులను చేధించిన శక్తీ బృందం సభ్యులు వై. గోపీనాథ్, కె. సుబ్బారావును ఎస్పీ ప్రత్యేకంగా సత్కరించారు. కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన 2008 నాటి కేసును గోపీనాథ్ ఛేదించగా, వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో నమోదైన 2013, 2015 సంవత్సరాల కేసులను సుబ్బారావు పరిష్కరించారు. బాధితుల ఆచూకీ కనుగొని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పూర్తి చేయడంపై ఎస్పీ ప్రశంసలు తెలిపారు. ఇక, ప్రభుత్వ ఉద్యోగుల్లో నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం పెంపుకు ఉద్దేశించిన ఐ+టూ కర్మయోగి ప్లాట్‌ఫారమ్‌లో అత్యధిక శిక్షణ తరగతులు పూర్తి చేసిన ఎనిమిది మంది పోలీసులను కూడా గుర్తించి అభినందించారు. ఈ సందర్భంగా వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ గుర్తింపు పొందిన వారిలో సి.సి.ఎస్ ఇన్‌స్పెక్టర్ పెర్లి ప్రేమయ్య, ఐటి కోర్ సబ్ ఇన్‌స్పెక్టర్ అందేల నాగేశ్వరరావు, కర్లపాలెం హెడ్ కానిస్టేబుల్ కుమ్మరగుంట మాణిక్యరావు, చీరాల ఐ టౌన్ హెడ్ కానిస్టేబుల్ పిట్టు రామారావు, కానిస్టేబుల్ దాసరి రవి, జిల్లా పోలీస్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ బొల్లా కనికరమ్మ, డిఏఆర్ విభాగం హెడ్ కానిస్టేబుళ్లు గోపారపు శ్రీనివాస రెడ్డి, లుక్కా శ్రీనివాసరావు, కానిస్టేబుల్ కట్టా టైసన్ ఉన్నారు. పోలీసులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే దిశగా ఇలాంటి గుర్తింపులు ప్రోత్సాహకరమని ఎస్పీ తెలిపారు.

# బాల్య వివాహాలను అరికడదాం.

## బాల్య వివాహం నేరం. ప్రోత్సహిస్తే కఠిన చర్యలు- అధికార యంత్రాంగం.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి(జి.ఎం.కె)-** అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లాలో బాల్య వివాహాల నిరోధానికి ప్రజలు, అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా యంత్రాంగం పిలుపునిచ్చింది. శనివారం నరసరావుపేటలో 'బాల్య వివాహాలు లేని భారతదేశం'లక్ష్యంగా రూపొందించిన అవగాహన బ్రోచర్ ను మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ వెంకటరమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి, మరియు వన్ టౌన్ ఎస్ఐ కె.అరుణ సంయుక్తంగా ఆవిష్కరించారు. న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ (నీడ్స్)సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కీలక హెచ్చరికలు జారీ చేశారు. బాల్య వివాహాలను ప్రోత్సహించడం, జరిపించడం లేదా జరుగుతున్నా చూస్తూ ఊరుకున్నా చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని డీఎస్పీ వెంకటరమణ మరియు ఎస్ఐ అరుణ స్పష్టం చేశారు. చిన్న వయసులో వివాహాల వల్ల బాలికల శారీరక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా వారి ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందని పీడీ ఉమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. ఉప్పలపాడు కేంద్రంగా పనిచేస్తున్న నీడ్స్ సంస్థ ప్రతినిధులు జిల్లావ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారని ఈ సామాజిక రుగ్మతను



రూపుమాపేందుకు ప్రతి పౌరుడు సహకరించాలని కోరారు. మీ పరిసరాల్లో ఎక్కడైనా బాల్య వివాహ ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే కింది నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. టోల్ ఫ్రీ నంబర్: 1800-102-7222, చైల్డ్ హెల్ప్ లైన్: 1098, ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డీసీపీవో ) శౌరి రాజు, మిషన్ కోఆర్డినేటర్ సంతోషి, సిడిపిఓ కాంత కుమారి, అరుణ,ప్రశాంతి పాల్గొన్నారు. అలాగే నీడ్స్ సంస్థ కోఆర్డినేటర్ రామచంద్ర, కమ్యూనిటీ సోషల్ వర్కర్ ప్రేమ్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూసిన ఎన్డీఏకు ప్రతిపక్షాల ఓటింగ్ చెంపపెట్టు లాంటిది-గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీనునాయక్.



**క్రైమ్ కౌంటర్. చిలకలూరిపేట ప్రతినిధి (జి.ఎం.కె)-** మహిళా బిల్లును డీలిమిటేషన్ బిల్లుతో లింకుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్న ఎన్డీఏ కుటమికి చెంపపెట్టు లాంటిదని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ కోసం దశాబ్దాల తరబడి ఎదురుచూస్తున్న బిల్లును నియోజవర్గాల పునర్విభజన కోసం డీలిమిటేషన్ బిల్లుతో లింకు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని ఎన్డీఏ కూటమి చేసిన ప్రయత్నాలను ప్రతిపక్షాలు అడ్డుకోవడం జరిగిందన్నారు.

మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ల కోసం అనేక దశాబ్దాలుగా ఆందోళన జరుగుతున్నాయి. బిజెపి బలంగా ఉన్న సందర్భంలో మౌనంగా ఉండి నేడు తన రాజకీయ ప్రయోజనం కోసం దక్షిణాది రాష్ట్రాలకి అన్యాయం చేసే డీలిమిటేషన్ బిల్లుని దీనితో లింకు చేయడం వలన ప్రతిపక్షాలు వ్యతిరేకించడం జరిగిందన్నారు. మహిళా బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టమని ప్రతిపక్షాలు ప్రయత్నం చేసిన ఎన్డీఏ కూటమి పెడచెవిన పెట్టిందన్నారు. చివరికి ఓటమికి లోనైంది. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న ఎన్డీఏ కూటమికి ఈ ఓటమి ఒక హెచ్చరిక లాంటిదన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా కేవలం ఉత్తర భారత దేశంలో కొన్ని ప్రాంతాలు కొంతమంది వ్యక్తులకి ప్రాధాన్యత ఇవ్వటం,బడ్జెట్లో సైతం దక్షిణాది రాష్ట్రాలకి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకి సక్రమంగా నిధులు కేటాయించకుండా చేయడమే కాక నేడు పార్లమెంట్లో డిలిమిటేషన్ సందర్భంగా బిల్లులో ప్రస్తావించకుండా ఓవరాల్ గా ఉన్న సీట్లలో 50 శాతం పెంచుకోమని చెప్పడం మోసం చేయటమే కాదా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ లో అధికార,ప్రతిపక్షం బిజెపికి మద్దతు ప్రకటించి,రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కల్పించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దాం: కేంద్ర మంత్రి భూపతిరాజు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఈరోజు(శనివారం) అల్పాహార విందు ఇచ్చారు. ఆంధ్ర నుంచి కేంద్ర మంత్రిగా తెలుగు రాష్ట్రాల నేతలకు ఆతిథ్యం ఇచ్చానని.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.




క్రైం కౌంటర్
గుంటూరు

## పార్లమెంట్‌లో జాతికి విద్రోహం.. మహిళలకు అన్యాయం: సీఎం చంద్రబాబు




**తూర్పుగోదావరి, ఏప్రిల్ 18:** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుస్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో జాతికి విద్రోహం చేశారని.. మహిళలకు అన్యాయం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో మహిళల 33 శాతం రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న రోజు దేశ చరిత్రలో 'బ్లాక్ డే' అంటూ వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని ఆశించామని.. కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు బిల్లును అడ్డుకున్నాయని మండిపడ్డారు. నిడదవోలులో నిరసన తెలుపుతున్నామని.. ఇది ఇక్కడితో ఆగదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కుంటిసాకులు చెప్పారని.. ఏ మొహం పెట్టుకుని ఆడబిడ్డలను ఓట్లు అడుగుతారని సీఎం ప్రశ్నించారు. ఆడబిడ్డలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయంపై జనసేన, బీజేపీ నేతలతో మాట్లాడినట్లు చెప్పారు. మహిళల సాధికారత కోసం రిజర్వేషన్లను అడ్డుకోకుండా ఉండాల్సిందని అన్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీ బిల్లును తీసుకువచ్చారని వివరించారు. బిల్లును అడ్డుకోవడానికి వక్రభాష్యం చెప్పారని మండిపడ్డారు. నిన్న(శుక్రవారం) ప్రతిపక్ష పార్టీలు విర్రవీగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు చట్టసభలకు వస్తే వారికి న్యాయం జరుగుతుందని ఆశించామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు. 'ఈ విషయాన్ని ఖండిస్తున్నా.. గర్హిస్తున్నా. రేపటి నుంచి దేశంలోని ప్రతి ఇంటికి తీసుకువెళతాం. రాబోయే ఎన్నికలలో వారికి డిపాజిట్లు రాకుండా చేయాల్సిన బాధ్యత మనపై ఉంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## కోట్లాది మంది మహిళలకు ద్రోహం



**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు అడ్డుకోవడంపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా మహిళా సాధికారత దిశగా భారతదేశం వేయాల్సిన చారిత్రక అడుగును అడ్డుకున్నాయని అన్నారు. సమాన గొంతుక, సరైన ప్రాతినిధ్యం కోరుకుంటున్న కోట్లాది మంది భారతీయ మహిళలకు విపక్షాలు ద్రోహం చేశాయని 'ఎక్స్'లో ఆరోపించారు. 'నియోజకవర్గాల పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించడం ద్వారా ప్రతిపక్ష పార్టీలు దేశానికి గొప్ప అపకారం చేశాయి. 2026 తర్వాత నిర్వహించే జనాభా లెక్కల అనంతరం ఆర్టికల్ 81 కింద విధించిన స్తంభన ముగియనున్న నేపథ్యంలో ఇకపై కేవలం జనాభా ఆధారంగానే సీట్ల పంపిణీని పునఃసమీక్షించనున్నారు. దీంతో దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఈ రాష్ట్రాల వాణిని కాపాడటానికి, మహిళలకు 33శాతం ప్రాతినిధ్యం కల్పించడానికి ఎన్డీయే నిజాయితీగా ఒక ప్రతిపాదన చేసింది. అయితే దీర్ఘకాలిక జాతీయ ప్రయోజనాలపై రాజకీయ అజెండాలు పైచేయి సాధించడం దురదృష్టకరం. ఈ ఫలితంతో సంబరాలు చేసుకుంటున్నవారు ఆత్మపరిశీలన చేసుకోవాలి. సముచిత ప్రాతినిధ్యం కోసం ఒక న్యాయబద్ధమైన, రాజ్యాంగపరమైన రక్షణను పొందే అవకాశం మనం కోల్పోయాం' అని ఆ పోస్టులో చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## కొండపల్లి కోట అభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు

**ఎన్టీఆర్ జిల్లా, ఏప్రిల్ 18:** కొండపల్లి బొమ్మలు, కొండపల్లి కోటను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా జిల్లాలో నేటి(శనివారం) నుంచి మూడు రోజుల పాటు విభిన్నమైన వారసత్వ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈరోజు ఉదయం హెరిటేజ్ ట్రెక్కింగ్ ద్వారా వినూత్నంగా మేళాను కలెక్టర్ లక్ష్మీశా, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. కొండపల్లి గ్రామం నుంచి ఖిల్లా పైకి ట్రెక్కింగ్ చేశారు కలెక్టర్, ఎమ్మెల్యే. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. కొండపల్లి కోట అభివృద్ధి, పర్యాటకం, వారసత్వ సంపదను కాపాడేలా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మల కళను కాపాడేందుకు, ఈ హస్తకళాకారులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు మన సంస్కృతిని, సంపదను అందించడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పుకొచ్చారు. ? గతంలో ప్రారంభించిన లేజర్ షో వంటి ప్రాజెక్టులను పునఃప్రారంభించి, కోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ లక్ష్మీశా వెల్లడించారు.

పర్యాటక కేంద్రంగా కొండపల్లి కోట: వసంత కృష్ణప్రసాద్ ఘాట్ రోడ్డు వచ్చిన తర్వాత మూతపడిన పాత నడకదారిని అటవీ శాఖ సహకారంతో



పునరుద్ధరిస్తున్నామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. దీనివల్ల పర్యాటకులు ట్రెక్కింగ్ చేసే అవకాశం కలుగుతుందన్నారు. ?రాజధాని ప్రాంతానికి సమీపంలో ఉండటంతో కొండపల్లి కోటను ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. శని, ఆదివారాల్లో పర్యాటకుల రద్దీకి అనుగుణంగా భద్రత, సౌకర్యాలను కల్పిస్తున్నారని అన్నారు. రోప్‌వే ఏర్పాటు గురించి కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

## లోకేశ్ మనసును కదిలించిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి డైరెక్టర్ భానుప్రకాశ్ ట్వీట్




**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో ఒక కాలు కోల్పోయి, విజయవాడ బీసెంట్ రోడ్డులో చిరు వ్యాపారిగా జీవనం సాగిస్తున్న దుర్గారావు సమస్యను ఏబీఎన్ ఆంధ్రజ్యోతి డైరెక్టర్ భానుప్రకాశ్ కోగంటి ట్వీట్ చేయడం మంత్రి నారా లోకేశ్ దృష్టికి చేరింది. ఆ ట్వీట్ ఆయన మనసును కదిలించింది. వెంటనే మంత్రి స్పందిస్తూ.. బాధితుడు దుర్గారావుకు ప్రభుత్వ ఇంటి స్థలం అందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో మంత్రి లోకేశ్‌కు ఏబీఎన్ డైరెక్టర్ భానుప్రకాశ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇదీ విషయం..

దుర్గారావు అనే వ్యక్తి.. రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయి విజయవాడ బీసెంట్ రోడ్‌లో చిరు వ్యాపారిగా పనిచేస్తున్నారు. గత ఏడాది దీపావళి పండుగ రోజు బీసెంట్ రోడ్‌లో పాదయాత్రగా వెళ్లిన సీఎం చంద్రబాబు.. దుర్గారావు దీనస్థితి తెలుసుకుని ఇల్లు, పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరు నెలలు అయినా ఎవరూ పట్టించుకోలేదని కలెక్టర్ కార్యాలయం వద్ద దుర్గారావు ఆవేదన వ్యక్తం చేస్తూ వీడియో రికార్డ్ చేశారు. ఆ వీడియోను ఏబీఎన్ డైరెక్టర్ భానుప్రకాశ్.. తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయడంతో పాటు దుర్గారావు పరిస్థితిని ప్రపంచానికి తెలియజేశారు. ఈ ట్వీట్‌ను చూసిన వెంటనే మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఏబీఎన్ డైరెక్టర్ ద్వారా దుర్గారావు వివరాలు సేకరించిన లోకేశ్ టీం... గురువారం(ఏప్రిల్ 16) రాత్రి దుర్గారావు నివాసానికి వెళ్లి... ప్రభుత్వ ఇంటి స్థలం తాలుకు దస్త్రాలను అందజేశారు. పెన్షన్ కూడా త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అకస్మాత్తుగా అధికారుల స్పందన చూసి దుర్గారావు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

లోకేశ్, భానుప్రకాశ్‌కు నా కృతజ్ఞతలు: దుర్గారావు

20 సంవత్సరాల నుంచి బీసెంట్ రోడ్డులో చిరు వ్యాపారిగా జీవనం సాగిస్తున్నానని దుర్గారావు తెలిపారు. 'నాకు రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదం కారణంగా కాలు తీసేశారు. సీఎం చంద్రబాబు దీపావళి రోజు బీసెంట్ రోడ్డుకు వచ్చినప్పుడు కలిశాను. ఇల్లు, పెన్షన్ కావాలని కోరగా.. ఇప్పిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఆరు నెలల నుంచి ఎవరూ రాకపోవడంతో నేను కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి ఆవేదన చెబుతూ ఓ వీడియో పెట్టాను. నా పరిస్థితి తెలుసుకున్న ఏబీఎన్ డైరెక్టర్ భానుప్రకాశ్.. వారి ఎక్స్ ఖాతాలో నా విషయం మొత్తం పోస్ట్ చేయడంతో మంత్రి లోకేశ్?కు నా కష్టం గురించి తెలిసింది. వెంటనే స్పందించిన మంత్రి.. అధికారులను మా ఇంటికి పంపించి ఇల్లు మంజూరు చేయించారు. త్వరలో పెన్షన్ కూడా ఇప్పిస్తామని చెప్పారు. నాకు సహాయం చేసినందుకు ఏబీఎన్ డైరెక్టర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటూ.. వారికి నేను, నా కుటుంబం ఎంతో రుణపడి ఉంటాం. దివ్యాంగుడను, ఇంత పేదరికంలో ఉన్న నన్ను ఆదుకుని జీవనం సాగించే ధైర్యాన్నిచ్చిన మంత్రి లోకేశ్, ఏబీఎన్ డైరెక్టర్ భానుప్రకాశ్?లకు నమస్కారాలు. నాకు వారి అండదండలు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను' అంటూ దుర్గారావు భావోద్వేగానికి లోనయ్యారు.

## ఘనంగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలు



**క్రైం కౌంటర్ కారంపూడి ప్రతినిధి** మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిసి 4 చైర్మన్ పంగులూరి అంజయ్య, టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందంజలో నడిపిస్తున్న జననాయకుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. జన్మదిన వేడుకలను పునస్కరించుకొని మండలంలోని డ్వాక్రా యానిమేటర్లకు చీరల పంపిణీ చేశారు. పుట్టినరోజుని పునస్కరించుకొని కారంపూడి లోని వీర్ల అంకాలమ్మ దేవస్థానంలో , పేట సన్నెగండ్లలోని సింగరెట్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మునుగోటి సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము, యం.పీ.పీ బోల్నేడి శ్రీనివాసరావు, కారంపూడి మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు తండ మస్తాన్ జానీ, కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, చిరుమామిళ్ల శ్రీను, కోదాటి ప్రభాకర్, ఎస్సిఆర్ కృష్ణ, షేక్ నన్నేసా, దుర్గి మార్కెట్ యార్డ్ మెంబర్ కర్నాటి మహేష్, బాలు నాయక్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## స్మార్ట్ పరిశ్రమలతో అమరావతికి ఆదాయం పెంచడమే లక్ష్యం: మంత్రి నారాయణ

**అమరావతి, ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రపంచంలోని ఐదు రాజధానుల్లో ఒకటిగా అమరావతిని నిర్మించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో రైతులను అనేక ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. వైకుంఠపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజధాని రైతుల ధన్యవాద సభ ఈరోజు (శనివారం) జరిగింది. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల రైతులను సంతోషపరిచేలా సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రతిపాదనపై సీఎంతో చర్చిస్తా.. ముఖ్యమంత్రి నిర్ణయంతో 'థ్యాంక్యూ సీఎం సార్' పేరుతో 4 గ్రామాల రైతులు అభినందన సభ ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన సభకు మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీతో ల్యాండ్ పూలింగ్ ద్వారా తమ భూములు ఇచ్చేందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. వైకుంఠపురం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని టీటీడీకి ఇవ్వాలనే ప్రతిపాదనపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి..అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. కేవలం రోడ్ల నిర్మాణం కాకుండా అండర్ గ్రౌండ్‌లోనే మౌలిక వసతులు చేపడుతున్నామని వెల్లడించారు. అమరావతిలో మాదిరిగా కొత్తగా పూలింగ్ చేస్తున్న గ్రామాల్లో రోడ్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. అమరావతికి వరద ముప్పు లేకుండా రిజర్వాయర్లు, కాలువలు డిజైన్ చేశామని వివరించారు. అమరావతికి ఆదాయం వచ్చేలా స్మార్ట్ పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ త్వరగా పూర్తయితే వెంటనే లే




ఔట్ డిజైన్ చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా ఆయా భవనాలు సిద్ధం చేయాలి..అలాగే, అమరావతి భవనాల నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇంజినీర్లతో మంత్రి నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు ఎండీ శ్రీనివాస్, ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాలకృష్ణా రెడ్డి హాజరయ్యారు. గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో నిర్మిస్తున్న ఐకానిక్ టవర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణ పనులపై చర్చించారు. రాజధానిలో ఐకానిక్ భవనాలతో పాటు 4026 ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. దాదాపు తుది దశకు పలు భవనాల నిర్మాణాలు చేరుకున్నాయి. నిర్దేశిత గడువులోగా ఆయా భవనాలు, బంగ్లాలను సిద్ధం చేయాలని కాంట్రాక్ట్ సంస్థలకు మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు.

## త్వరలో ముస్లింలకు ఆర్థిక సాయం అందజేస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర

**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లిం సోదరులకు త్వరలోనే ఆర్థిక సాయం అందిస్తామని, అమరావతిలో హజ్ భవనం నిర్మిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గన్నవరంలో హజ్ యాత్రను ప్రారంభించిన ఆయన.. ఇమాం, మౌజంలకు ఆర్థిక సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1987 మంది హజ్ యాత్రకు వెళ్తుండగా, విజయవాడ పరిసరాల నుంచి 353 మంది వెళ్తున్నారని తెలిపారు. హజ్ యాత్రకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించడంతో పాటు అన్ని సదుపాయాలు కల్పించడం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.

## మంత్రి కొలుసు పార్థసారథి జన్మదినం: కూటమి నాయకుల మజ్జిగ పంపిణీ



**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకి వేణుగోపాల స్వామి గుడి వద్ద కూటమి నాయకులు పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు నాయి బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆకునూరు సుబ్బారావు మాట్లాడుతూ, మంత్రి కొలుసు పార్థసారథి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని తెలిపారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు, అబ్రహం, మురళీకృష్ణ, మారుతి సురేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## పోలవరం గ్రామాల్లో వైసీపీ రగడ



**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పరిహారం ఇచ్చేందుకు అధికారులు గ్రామ సభలను నిర్వహిస్తున్నారు. వైసీపీ శ్రేణులు సభలు జరగకుండా అడ్డుకుంటున్నాయి. వారిని దీటుగా అడ్డుకోవాల్సిన అధికార టీడీపీ శ్రేణులు నిమ్మకుండిపోతున్నాయి. ఈ మొత్తం పరిణామాలపై ఆయా గ్రామాల్లోని ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు పనులపై, నిర్వాసితుల పునరావాసంపై ఏక కాలంలో దృష్టి సారించింది. వచ్చిన మొదటి ఏడాదిలోనే కూనవరం మండలంలో తొలి విడతగా తొమ్మిది గ్రామాల్లో ఇళ్లకు సంబంధించిన పరిహారం అందించింది. ఆ దశ పూర్తవుతుండగా ఇప్పుడు ఆర్ అండ్ ఆర్ పరిహారం ఇచ్చేందుకు గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. వీటిని అడ్డుకునేందుకు వైసీపీ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు. గురువారం కూనవరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జరిగిన గ్రామ సభలో కలెక్టర్ ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. పెద్ద పెద్ద అరుపులతో గ్రామ సభలో గందరగోళం సృష్టించారు. వైసీపీ కార్యకర్తలను అడ్డుకోవడానికి కూనవరం టీడీపీ మం డలాధ్యక్షుడు యడవల్లి భాస్కరరావు ప్రయత్నించారు. ఆయనతోనూ వైసీపీ శ్రేణులు గొడవకు దిగాయి. వారం రోజుల క్రితం జరిగిన గోదావరి పడవ రేవు వేలం పాటలో సైతం వైసీపీ కార్యకర్తలు ఇదే పద్ధతి పాటించి, గొడవలు సృష్టించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన కలెక్టర్‌నూ మాట్లాడనీయకుండా వైసీపీ శ్రేణులు రగడకు దిగడం మంచిది కాదని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం పరిహారం ఇచ్చేందుకు ముందుకు వస్తున్న సమయంలో వైసీపీ ఇలా ప్రవర్తించడం సరికాదని స్పష్టం చేస్తున్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు పరిహారమివ్వలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇ స్తుంటే అడ్డుకోవడం పద్ధతి కాదని నిర్వాసితులు పేర్కొంటున్నారు.

## పలువురు పీఆర్ అధికారుల బదిలీ




**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో పంచాయతీరాజ్ అధికారులను బదిలీ చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల 73 మంది డివిజనల్ డెవల్‌పమెంట్ ఆఫీసర్ల(డీడీఓ)కు పంచాయతీరాజ్ శాఖ జడ్పీ సీఈఓలుగా పదోన్నతులు కల్పించింది. ఈ క్రమంలో పలువురికి పోస్టింగ్‌లు ఇవ్వడంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. తిరుపతి డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఉన్న సీవీ శ్రీనివాస ప్రసాద్‌ను నెల్లూరు డ్వామా పీడీగాను, అక్కడ పనిచేస్తున్న గంగాభవానీని తిరుపతి డివిజనల్ డెవల్‌పమెంట్ ఆఫీసర్‌గాను నియమించారు. ఎస్ఆర్‌డీఎస్ మెంబర్ సెక్రటరీగా పనిచేసి, వెయిటింగ్‌లో ఉన్న డీడీఓ మద్దిలేటిని తిరుపతి డ్వామా పీడీగా నియమించారు. గుంతకల్ డీడీఓ పి.విజయలక్ష్మిని అనంతపురం జడ్పీ సీఈఓగాను, కడప డిప్యూటీ సీఈఓగా ఉన్న సి.సుబ్రమణ్యంను సీఈఓగా నియమిస్తూ ఆదేశాలిచ్చారు. ఇటీవల పదోన్నతి పొంది, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఇ.నాగలక్ష్మిని విజయనగరం జిల్లా స్వర్ణ గ్రామ/వార్డు అధికారిగా నియమించారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: అచ్చెన్నాయుడు



**అమరావతి, ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన అచ్చెన్నాయుడు.. రాష్ట్రంలో రైతుల సమస్యలను వివరంగా తెలిపారు. రాష్ట్రంలో శనగల సాగు, ఉత్పత్తి గణనీయంగా పెరిగిన విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. శనగల కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని కోరారు. పీఎస్ఎస్ స్కీం కింద అదనంగా 15,000 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు చేయడానికి కేంద్రం తక్షణమే అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో మొత్తం 7,13,000 మెట్రిక్ టన్నుల శనగ ఉత్పత్తి జరిగినట్లు కేంద్రానికి తెలిపిన మంత్రి.. ఇప్పటివరకు 94,500 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు పూర్తి చేసినట్లు వివరించారు. కొనుగోలు లక్ష్యాన్ని 1,78,250 మెట్రిక్ టన్నులకు పెంచాలని కోరారు. మిగిలిన 68,750 మెట్రిక్ టన్నుల శనగలను త్వరలోనే కేంద్రం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

మొక్కజొన్న రైతుల సమస్యను కూడా కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు వివరించారు. కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు మొక్కజొన్నను రైతులు అమ్ముకోవాల్సి వస్తోందని తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. మిర్చి, పొగాకు రైతులు క్రాప్ డైవర్షన్ వల్ల మొక్కజొన్న సాగు పెరిగినట్లు వివరించారు. అధిక దిగుబడి కారణంగా మార్కెట్‌లో మొక్కజొన్న సరఫరా పెరిగిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈతనాల ఉత్పత్తిలో బ్రోకెన్ రైస్ వినియోగం పెరగడంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గినట్లు కేంద్రానికి వివరించారు.

పీడీఎస్ స్కీంలో లేకపోయినా ప్రత్యేక పరిస్థితుల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు వినతి చేశారు. ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషితో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. రైతులకు పూర్తి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## బిల్లును వ్యతిరేకించి విపక్షాలు తప్పు చేశాయి: ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహిళా సాధికారతపై తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలుకు తాము కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇవాళ (శనివారం రాత్రి) జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన, పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందకపోవడానికి విపక్షాల వైఖరే కారణమని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా విపక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని ప్రధాని అన్నారు. రాజకీయ స్వార్థం కోసమే వారు ఈ బిల్లును వ్యతిరేకించారని, వారి ద్వంద్వ ప్రమాణాలను దేశం మొత్తం గమనిస్తోందని దుయ్యబట్టారు. 'దేశంలోని తల్లులకు, సోదరీమణులకు నేను క్షమాపణలు చెబుతున్నాను. ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింపజేయడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నించింది, కానీ కొందరి రాజకీయ ప్రయోజనాల వల్ల అది సాధ్యపడలేదు' అని మోదీ ఉద్వేగంగా పేర్కొన్నారు. భారతదేశం 'వికసిత్ భారత్'గా మారాలంటే నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యం అత్యవసరమని, ఈ లక్ష్యం నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని ఆయన చెప్పుకొచ్చారు.మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై ప్రధాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది మహిళల దశాబ్దాల కలను విపక్షాలు తమ స్వార్థ రాజకీయాల కోసం బలిచేశాయని మండిపడ్డారు. 'భారతీయ మహిళల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయలేకపోయాను. బిల్లు వీగిపోవడం నన్ను ఎంతో కలిచివేసింది. మహిళలంటే ప్రతిపక్షాలకు ఎంత చులకన భావం ఉందో నేడు దేశం మొత్తం చూసింది' అని మోదీ అన్నారు.

బిల్లు ఓడిపోవడాన్ని చూసి విపక్షాలు సంబరాలు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని, ఇది దేశ మహిళలను అవమానించడమేనని ఆయన ధ్వజమెత్తారు. వారికి దేశ ప్రయోజనాల కంటే రాజకీయ లబ్దే వారికి ముఖ్యమని విమర్శించారు. 'మహిళల కలలను చిదిమేసిన వారికి దేశంలోని నారీశక్తి తగిన శిక్ష వేస్తుంది. ఈ పాపానికి విపక్షాలు మూల్యం చెల్లించుకోక తప్పదు. మహిళలే వారికి బుద్ధి చెప్పాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. విపక్షాలు స్వార్థ రాజకీయాలతో అడ్డుపడినా, తమ ప్రభుత్వం మాత్రం ఎప్పుడూ దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మోదీ స్పష్టం చేశారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న విపక్షాల తీరుపై ప్రధాని నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు మహిళా రిజర్వేషన్ల విషయంలో 'భ్రూణహత్య'కు పాల్పడ్డాయని, అంటే ఆ ఆశయాలను మొగ్గలోనే తుంచేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే రాజ్యాంగ స్ఫూర్తిని విపక్షాలు అవమానించాయని మోదీ ధ్వజమెత్తారు. దేశ మహిళల హక్కులను కాలరాసేలా వారి ప్రవర్తన ఉందని మండిపడ్డారు.


ప్రతిసారీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని, మహిళల పట్ల ఆ పార్టీ తన బుద్ధిని మార్చుకోలేదని విమర్శించారు. 'మహిళలకు కొత్త దశ, దిశ చూపించాలన్నదే మా సంకల్పం. 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని మేము ప్రణాళిక సిద్ధం చేశాం. కానీ విపక్షాలు దాన్ని అడ్డుకున్నాయి' అని మోదీ స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ, ఈశాన్య ప్రాంతాలనే భేదం లేకుండా దేశవ్యాప్తంగా మహిళలందరికీ మేలు చేయాలనే సంకల్పంతో ఈ బిల్లును తెచ్చినట్లు ఆయన వివరించారు.

## అమెరికాను ఓడించేందుకు మా నౌకాదళం సిద్ధంగా ఉంది: ఇరాన్ సుప్రీం లీడర్




**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమెరికా-ఇరాన్ మధ్య మరో రెండ్రోజుల్లో శాంతి చర్చలు జరగనున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ, పశ్చిమాసియాలో పరిస్థితులు మాత్రం ఉద్రిక్తంగానే ఉన్నాయి. ఇరాన్ నౌకదళంపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది. దీంతో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని పూర్తిగా మూసేసింది. తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ అమెరికాకు వార్నింగ్ ఇచ్చారుఇరాన్ నౌకాదళం అమెరికా సైన్యాన్ని ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉందని మొజ్తాబా ఖమేనీ ప్రకటించారు. శత్రువులకు ఘోర పరాజయాన్ని చవి చూపేందుకు సిద్ధమని అన్నారు. తన టెలిగ్రామ్ ఛానెల్‌లో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో, 'శత్రువులకు మరో ఓటమిని రుచి చూపించడానికి ఇరాన్ నౌకాదళం సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత మొజ్తాబా ఇప్పటివరకు బహిరంగంగా కనిపించలేదు. తన సందేశాలను సోషల్ మీడియా ద్వారానే విడుదల చేస్తున్నారు కాగా, ఇరు పక్షాలు ఉమ్మడి నిర్ణయం తీసుకునే వరకు అమెరికాతో ఎలాంటి చర్చలూ జరగవని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి సయీద్ ఖతిబ్జా పేర్కొన్నారు . ఎవరి కోసమూ తమ హక్కులను వదులుకోబోమని స్పష్టం చేశారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించే దిగ్బంధనాన్ని ఇరాన్ అంగీకరించబోదని, వాషింగన్ నుంచి వచ్చే ఆదేశాలకు టెహ్రాన్ కట్టుబడి ఉ ండదని ప్రకటించారు. ఇతర దేశాలు ఎలా ఉండాలో చెప్పే హక్కు అమెరికాకు లేదన్నారు.

## అలర్ట్.. ఏపీలో విభిన్న వాతావరణం.. ఒకేసారి ఎండలు, వర్షాలు



**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్నప్పటికీ, అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ అసాధారణ వాతావరణ మార్పులకు ప్రధాన కారణం తెలంగాణ నుంచి రాయలసీమ మీదుగా తమిళనాడు వరకు విస్తరించిన ద్రోణి ప్రభావమని వెల్లడించారు. ఈ ద్రోణి కారణంగా ఉత్తరాంధ్ర, తూర్పు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉండగా, రాయలసీమ ప్రాంతంలో మాత్రం ఎండలు తీవ్రంగా కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో రైతులు, ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అకాల వర్షాలు – పిడుగుల హెచ్చరిక..

తెలంగాణ నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో వర్ష సూచన ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.

ప్రభావిత జిల్లాలు: పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం (ఏలూరు జిల్లా), కాకినాడ జిల్లాల్లో రేపు (ఆదివారం), ఎల్లుండి (సోమవారం) తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. వర్షంతో పాటు పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున, ఉరుములు వచ్చేటప్పుడు రైతులు, పశుకాపరులు చెట్ల కింద ఉండరాదని ప్రఖర్ జైన్ హెచ్చరించారు.

ఎండల తీవ్రత.. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు..

ఏపీవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయని.. నేడు అత్యధికంగా కడప జిల్లా ఒంటిమిట్టలో 45డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తెలిపారు. రాష్ట్రంలోని 244 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించారు.

# క్రైమ్ కౌంటర్ ప్రకాశం





క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...కొమరోలు మండలం ఇడమకల్లు జగనన్న కాలనీ సమీపంలో కూలీలను తీసుకెళ్తున్న ఆటో బోల్తా పదిమందికి గాయాలు. 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..గాయాలు అయిన వారు కొమరోలు మండలం సర్వేరెడ్డి పల్లె గ్రామానికి చెందిన వారుగా గుర్తింపు...

## అగ్ని మాపక ప్రమాదాలపట్ల జాగ్రత్తగా ఉండాలి!



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ప్రమాదాలను గురించి పట్టణములోని ఓ వీ రోడ్ లో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, కోటా రెడ్డి హాస్పిటల్ లలో సిబ్బందికు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. పామూరు రోడ్, కోవూరు రోడ్డు లో ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫోర్డ్ స్కూల్ , కేంద్రీయ విద్యాలయం విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాలయ అధికారిఎం. చంద్రమౌళిమాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరగ కుండా నివారణ చర్యలను తెలియజేశారు. ఎక్కడైనా సరే అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖ వారికి సమాచారంను తెలియజేయాలన్నారు. అగ్నిమాపక శాఖ యొక్క వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




క్రైమ్ కౌంటర్ న్యూస్.....ఉమ్మడి ప్రకాశం జిల్లా....ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాలోని పిర్యాదుదారులకు తెలియజేయునది ఏమనగా, వేసవి కాలంలో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున మరియు వడగాల్పులు వీచుతున్న దృష్ట్యా, తేది 20-04-2026, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీ కోసం) కార్యక్రమంను ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు నిర్వహించబడునని జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఒక ప్రకటనలో తెలియజేశారు. అందువలన, దూర ప్రాంత గ్రామాలు మరియు పట్టణం నుండి వచ్చే ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు అందచేయవచ్చు. మార్చిన సమయాన్ని పిర్యాదుదారులు అందరూ గమనించగలరు. అలాగే, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఫిర్యాదుదారులు కార్యక్రమం ముగిసిన వెంటనే తమ గృహాలకు చేరుకోవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది....

## నెల్లూరు జిల్లా జర్నలిస్టులకు 24న మెగా హెల్త్ క్యాంపు

### జిల్లాలోని పాత్రికేయులు సద్వినియోగం చేసుకోండి!జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లానెల్లూరు,

కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 24, 25 తేదీలలో రెండు రోజుల పాటు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) లో మెగా హెల్త్ క్యాంపును జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో జిల్లాలోని జర్నలిస్టులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలనునిర్వహించనున్నారు. వైద్య పరీక్షలకు హాజరగు వారు o91 95816 48888 వాట్స్ అప్ నెంబర్ లో తమ వివరాలతో ఈ నెల 21 ( మంగళవారం) ఉదయం 10 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నేరుగా జీజీహెచ్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు .షుగర్, రక్త పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షల కోసం, ఖాళీ కడుపుతో రావాలని, గతంలో చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్ట్ ఏవైనా ఉంటే వాటిని తీసుకురావాలనిసూచించారు. సాంపిల్స్‌కు సంబంధించిన ఫలితాలు వచ్చిన అనంతరం సంబంధిత వైద్యుల ద్వారా కన్సల్టేషన్నిర్వహించబడుతుందనీ తెలిపారు. నమోదు వివరాలు జర్నలిస్టు పేరుపనిచేయుచున్న మీడియా సంస్థ పేరు. జనన తేదీ వయస్సు .ఆధార్ కార్డు, .రేషన్ కార్డు . హెల్త్ కార్డు మొబైల్ నంబర్, అక్రిడిటేషన్ కార్డు నంబర్ జర్నలిస్టు వైఫ్ / పిల్లలు/ వారి తల్లిదండ్రుల పేర్లు,వారి ఆధార్ కార్డ్స్ తదితర వివారాలను నమోదు చేయాలి.

ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించు పరీక్షలు జిల్లాలోని జర్నలిస్టులు ఈ మెగా హెల్త్ క్యాంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య పరీక్షలునుచేయించుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా గగన్ రక్షిత్ పుట్టినరోజు వేడుకలు



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు చిన్న కుమారుడు గగన్ రక్షిత్ పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలోని అన్నా క్యాంటీన్ లో భారీ అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు, బాటసారులకు ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు స్వయంగా పాల్గొని, వడ్డన చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. డైరెక్టర్ జి. బాల భాస్కరరావు మాట్లాడుతూతన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల డైరెక్టర్లు జి. బాల భాస్కరరావుతో పాటు బి.నరేంద్రబాబు,కొత్తపల్లి సురేష్, ఇంటూరి మహేంద్ర, తల్లపనేని రాజా, ఉప్పుటూరి సుబ్బయ్య, ఉన్నం రవి,నాయుడు విద్యాసంస్థల సిబ్బంది, పలువురు ముఖ్యులు పాల్గొని అన్న సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాలకొండ స్వామి ఆదాయము రూ 7.20,922,

క్రైం కౌంటర్ ప్రతినిధి వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, మండలంలోని మాలకొండలో కొలువుతీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ 7,20,922 లక్షల భక్తుల నుంచి కానుకలు వచ్చాయని ఆలయ డిసీ చంద్రశేఖర్ రావు తెలిపారు.

## మానసిక దివ్యాంగుల కువస్తువులబహుకరణ




కందుకూరు, స్థానిక కందుకూరులోని స్వర్గస్వయంకషి మానసిక దివ్యాంగుల పాఠశాలలోఇన్ఫినిటీ ఫిన్ క్రాప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పాఠశాలకు రూ 2,30,000/- విలువ చేసే క్లాస్ రూమ్ టెబుల్స్, చైర్స్ , ఫ్రిడ్జ్ , 2 కంప్యూటర్స్ఇన్ఫినిటీ ఫిన్ క్రాప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ సీనియస్ మరోగేజ్ మోహన్ చేతుల మీదుగా పిల్లలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ మాట్లడుతూ కందుకూరు పట్టణంలో వున్న మానసిక దివ్యాంగుల పిల్లలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాము. వీరికి సేవలు అందిస్తున్న పాఠశాల మాజమాన్యానికి టీచర్లులకు అభినందనలు తెలియజేశారు. రాబోయె రోజుల్లో ఈ మానసిక దివ్యాంగుల పాఠశాలకు పట్టణంలోని ఇతర సేవ సంస్థలకు తమ సంస్థ ద్వారా సేవలను అందిస్తామని తెలియజెశారు. ఈ కార్యక్రమంలో నమాజ్ భాష, సురేష్, షాజీద్, విజయసారిధి పాఠశాల కరస్పాండెంట్ ఎస్. సుబ్బారెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## హాస్పిటల్ అభివృద్ధికుసామగ్రి బహూకరణ

క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్, ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా, తెలుగుదేశం పార్టీ నాయకులు మధిర మధు తన తండ్రి మాజీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ మధిర వీరబ్రహ్మాచారి జ్ఞాపకార్థం ఏరియా ఆసుపత్రికు. రూ29,000 విలువ చేసే వైద్య సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా నెబులైజర్లు, డ్రెస్సింగ్ బిన్స్ రెండు వోల్టాస్ వాటర్ కూలర్లు ఆసుపత్రి వినియోగార్థం అందజేశారు. ఆసుపత్రి సేవల మెరుగుదలకు ఈ సామగ్రి ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో, మధిర మధు చేసిన సేవలను అభినందిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

లింగసముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి, జంపాల వారిపాలెం కు చెందిన గడ్డం వినయ్ చెక్ డ్యాం లో ఈతకెళ్లి ప్రమాదవశాత్తు మృతి శని వారంచెందారు. స్నేహితులతో కలిసి ఈతకి వెళ్లి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృత దేహాన్ని శవ పంచనామ నిమిత్తము కందుకూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. ఎస్ ఐ రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్న స్వామి తిరునాళ్ళ



సింగరాయకొండ క్రైం కౌంటర్ ప్రతినిధి, శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానము పాతసింగరాయకొండ లో చిన్నస్వామి తిరునాళ్ళ శ్రీస్వామి డిల్లీ ఉత్సవం సందర్భముగా శ్రీ స్వామివారి సేవలో సన్నెబోయిన శ్రీనివాసులు చైర్మన్, కార్యనిర్వహణాధికారి కమిటి సభ్యులు, మోతకాపులు, భక్తులు పాల్గొన్నారు.

## జనగణనను బాధ్యతాయుతంగా నమోదు చేయాలి! తహసీల్దార్ శ్రావణ్ కుమార్

-కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి, కార్యాలయంలో జనగణన రెండవ బ్యాచ్ ఎన్యూమరేటర్లసూపర్వైజర్ ల శిక్షణ కార్యక్రమంను తహసీల్దార్ శ్రావణ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ జనగణనను తప్పులు లేకుండా బాధ్యతగా నమోదు చేయాలి అని, శిక్షణ లోని ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యూమరేట్ చేసుకోవాల ని సూచించారు. ఈకార్యక్రమంలో సచివాలయాల సిబ్బంది , గణాంక అధికారి రమేష్ సింగ్ పాల్గొన్నారు. ఫీల్డ్ ట్రైనర్ లుగా బూచి మధుసూదన్ రావు, కేవీ. రమణ వ్యవహరించారు.



## పెద్దారవీడు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సైదు బాబు...




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ... మార్కాపురం జిల్లా....** పెద్దారవీడు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సైదుబాబు ఈ సందర్భంగా శనివారం సాయంత్రం సైదు బాబు బాధ్యతలు స్వీకరించారు.. గత 20 నెలలుగా మార్కాపురం పట్టణ ఎస్ఐ గా సైదు బాబు సమర్థవంతంగా విధులు నిర్వహించారాని ప్రజలు కొనియాడారు.... అనంతరం సైదులు బాబు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెడతానని అసాంఘిక కార్యక్రమాలకు చరమగీతం పాడుతానన్నారు.. సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు......

## పవన్ కళ్యాణ్‌కు తీవ్ర అస్వస్థత.. సర్జరీ!




**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొన్నాళ్లుగా హెల్త్ పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఆయన ఎక్కువగా జ్వరం బారిన పడుతున్నట్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఆయన శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురవడంతో.. వ్యక్తిగత వైద్యుల సలహా మేరకు వైద్య పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల అనంతరం ఆయనకు సర్జరీ జరిగినట్లుగా.. జనసేన పార్టీ అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ ప్రకటనలో..ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం ఉదయం తన అధికారులతో పాలనాపరమైన విషయాలపై చర్చిస్తున్న సందర్భంలో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కొద్ది నెలలుగా ఆరోగ్యపరంగా ఇబ్బందిపడుతున్నారు. దీంతో ఆయన వ్యక్తిగత వైద్యుల సలహాతో శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని ఆసుపత్రికి వెళ్లగా.. అక్కడ వైద్య పరీక్షలతోపాటు ఎం.ఆర్.ఐ. కూడా నిర్వహించారు.ఎం.ఆర్.ఐ. రిపోర్ట్స్‌ను పరిశీలించిన వైద్యులు శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుందని నిర్ణయించి, శస్త్రచికిత్స చేశారు. వారం నుంచి పది రోజులపాటు విశ్రాంతి తర్వాత ఆయన అధికారిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చని డాక్టర్లు తెలిపారు. అయితే దీర్ఘకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని, పూర్తి స్వస్థత చేకూరడానికి ఎక్కువ కాలం పడుతుందని డాక్టర్లు తెలిపారు..” అని జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయం తెలిసి.. సినీ, రాజకీయ ప్రముఖులు.. ఆయన త్వరగా కోలుకుని, ఎప్పటిలానే పాలన కొనసాగించాలని కోరుకుంటున్నారు.

## భారత నౌకలపై కాల్పులు.. ఇరాన్ రాయబారికి కేంద్రం సమన్లు.



**ఏప్రిల్ 18 క్రైమ్ కౌంటర్ న్యూస్):** హోర్ముజ్ జలసంధిలో భారత నౌకలపై కాల్పులు జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి అధికారికంగా నిరసన తెలియజేయనుంది. హోర్ముజ్ జలసంధిలో భారత జెండా ఉన్న నౌకలపై కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటనలో నౌకలు, సిబ్బంది సురక్షితంగానే ఉన్నారుహోర్ముజ్ జలసంధిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ యూనిట్లు కాల్పులు జరపడంతో ఆ నౌకలు తమ మార్గాన్ని మార్చుకోవలసి వచ్చింది. ఆ నౌకలు ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్నట్టు సమాచారం. కాగా, భారత నౌకలపై కాల్పుల ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇరాన్‌కు నిరసన తెలపనుంది. భారత్‌లోని ఇరాన్ రాయబారికి విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఈ ఘటనపై టెహ్రాన్ నుంచి పూర్తి స్పష్టత కోరింది (శనివారం ఉదయం భారతదేశానికి వస్తున్న ఎనిమిది నౌకలు హోర్ముజ్ జలసంధిని సమీపించాయి ఒక నౌక సురక్షితంగా హోర్ముజ్ జలసంధిని దాటేసింది. ఆ తర్వాత ఐఆర్‌జీసీ కాల్పుల నేపథ్యంలో మిగిలిన ఏడు నౌకలు వెనుదిరగవలసిన పరిస్థితి తలెత్తింది. కాగా, హోర్ముజ్‌లో నెలకొన్న ఈ పరిణామాలను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ నిశితంగా పరిశీలిస్తోంది.

## నైట్ డ్యూటీలు సక్రమంగా నిర్వర్తించాలి!ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**వైద్యులు ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మానవీయ విలువలతో, సమగ్రమైన వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి త్వరలోనే 300. పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరణ చెందుతుందని, కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో అధునాతన వైద్య సేవలు అందిస్తుందని ఆయన తెలిపారు. పేదలకు సమున్నతమైన వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రధమ ప్రాధమ్యమని అన్నారు.వైద్యులు ప్రిస్క్రిప్షన్ అర్థమయ్యేలా రాయాలన్నారు. వైద్యులు నైట్ డ్యూటీలను చేయాలని, రాత్రి వేళల్లో ఏదో ఒక రోజు ఏరియా ఆసుపత్రిని తాను ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైద్యశాలలో అన్ని వైద్య పరీక్షలు, మందులను పేదలకు సంపూర్ణంగా అందేలా చూడాలన్నారు. వైద్యశాల ఆవరణలో పచ్చదనాన్ని ఇంకా పెంచాల్సిన ఆవశ్యకత ఉందని ఈవైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణికి సూచించారు.

అనంతరం ఆయన క్యాజువాలిటీ వార్డు, ప్రసూతి వార్డు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, డయాలసిస్ యూనిట్ తదితర గదులను క్షుణ్ణంగా పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను రోగులను, వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉన్నదని వాకబు చేశారు. మందులు., వైద్య పరీక్షలు ఉచితంగా అందుతున్నాయా? లేదా? అని రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, వైద్యేతర సిబ్బంది కందుకూరు ఏరియా ఆసుపత్రి ప్రతిష్టను పెంచేలా పనిచేయాలని ఆయన చెప్పారు.ఈకార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వైద్యశాల లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై ఆయన స్పందిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ, తమ ఆసుపత్రిలో హార్ట్ ఎటాక్ నివారణకు సంబంధించిన రూ.50,000 విలువచేసే ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గుండెకి సంబంధించి ఈసీజీ తీసిన అనంతరం రక్తనాళాల్లో ఏర్పడిన ఇ బ్బందులు గుర్తించి, ఈ విలువైన ఇంజక్షన్ ను ఉచితంగా రోగికి ఇవ్వడం జరుగుతుందన్నారు.

లైఫ్ సేవింగ్ మందులన్నీ అందుబాటులో ఉన్నాయని, కుక్క., పాము., తేలుకాటుకు సంబంధించి., ఎండ్రిన్ త్రాగిన వారికి విరుగుడుకు సంబంధించిన అన్ని ఇంజక్షన్లు, మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.తొలుత తెదేపా నాయకులు మధిర మధు తన తండ్రి వీర బ్రహ్మయ్య జ్ఞాపకార్థం రూ.29. వేలు విలువ చేసే, నెబులైజర్స్, డ్రెస్సింగ్ బిన్స్, రెండు వోల్టాస్ వాటర్ కూలర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏరియా ఆసుపత్రి ఉపయోగార్థం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధిర మధును ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యేతర సిబ్బంది, ఆసుపత్రి కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమ ఎమ్మెల్యే



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,క**ందుకూరు మున్సిపాలిటీకి తాగునీటిని అందించే రామతీర్థం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను అధికారులు, నేతలతో కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు శనివారం పరిశీలించారు. పంప్ హౌస్ కు వెళ్లి, నీటిని ఫిల్టర్ చేసే విధానాన్ని గమనించారు.సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చుట్టూ వాతావరణన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు జమ్ము, ఇతర వ్యర్థాలు తొలగిస్తున్న పనులనుఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా, అధికారులు నేతలతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం పర్యావరణ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. భూగర్భ జలాలను పెంచడం, నీటివనరులను సద్వినియోగం చేసుకోవడంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. చెరువులు, కుంటలకు నీరు వచ్చే కాలువలలో గుర్రపుడెక్క, చెత్త తొలగించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గుర్రపు డెక్క వృధాగా పారేయకుండా, దాంతో సేంద్రియ ఎరువులు, ఇతర ఉపయోగకరమైన వస్తువులు తయారు చేసుకునే విధానాన్ని ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, డిఈ గణపతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, క్లస్టర్ ఇంచార్జ్ వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నేతలు కూనం నరేంద్ర, ముచ్చు వేణు, పువ్వాడి కోటయ్య, చుండూరి శ్రీను, రాయపాటి శ్రీను, యర్రా ముసలయ్య, పువ్వాడ మురళి, గడ్డం మాలకొండయ్య, భవనాసి వెంకటేశ్వర్లు, గుర్రం మధు, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, పార్వతి, అశ్విని, నల్లూరి సూర్యనారాయణ, నాదెండ్ల మధు, షేక్ కాలేశా, మమ్ముషా, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ విజయ సునీత ను కలిసిన ఏపీయుడబ్ల్యుజె ప్రతినిధి బృందం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** మార్కాపురం నూతన జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతను శనివారం కలెక్టరేట్ లో ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏప్రాఖఔజీ) ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ముందుగా యూనియన్ నాయకులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన జిల్లాలో జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అక్రిడిడేషన్ ల ప్రక్రియ ఆలస్యం అవుతున్న విషయాన్ని యూనియన్ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఎం. విజయ సునీత త్వరలోనే అక్రిడిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిడేషన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఏపీయూడబ్ల్యూజె (ఏప్రాఖఔజీ) డైరీ ని యూనియన్ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. రమణ కలెక్టర్ విజయ సునీత కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజె జిల్లా జాయింట్ సెక్రటరీ బంకా శ్రీనివాసరావు, ఐజెయు మాజీ సభ్యులు జి ఎల్.నరసింహారావు , ఏపీయు డబ్ల్యూజె ఎలెక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బాజీవాలి, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అన్ను, యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. .



## మీకు ఇంత నగదు ఎక్కడిది?

### పాస్టర్‌ను ప్రశ్నించిన ఐటీ అధికారులు.. సొమ్ముకు ఆధారాలున్నాయన్న కుమార్తె



**ఏప్రిల్ 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పాస్టర్ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పోలీసుల ఫిర్యాదు మేరకు ఐటీ అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం రాజమహేంద్రవరం నుంచి వచ్చిన ఇద్దరు అధికారులు పాస్టర్ గంటా జాన్ బాబూరావు ఇంటికి వెళ్లి 2గంటల పాటు విచారించారు. ‘మీ వద్ద పట్టుబడిన రూ.2.27 కోట్ల నగదు ఎక్కడి నుంచి, ఎలా వచ్చింది? దీనికి సంబంధించిన ఆధారాలు చూపించండి’ అని కోరారు. అనంతరం బాబూరావు కుమార్తె జ్యోత్స్నతో ఫోన్‌లో మాట్లాడారు. ‘ఆ సొమ్ము మా కష్టార్జితం. దీనికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయి. రెండు రోజుల్లో మీ కార్యాలయానికి వచ్చి అందజేస్తాను. అనారోగ్యంతో మంచంపై ఉన్న అన్నయ్యకు సహాయకుడిగా మా నాన్నను ఉంచండి’ అని ఆమె కోరారు. దీంతో అధికారులు ఆమె తల్లి ఝాన్సీరాణి, భర్త శ్యాంసన్‌కు నోటీసులు ఇచ్చి,వారిద్దరినీ రాజమహేంద్రవరం ఐటీ కార్యాలయానికి తీసుకెళ్లారు. కాగా, బాబూరావు చిన్న కుమారుడు జోయల్ పాల్ ఆన్‌లైన్‌లో చెస్ కోచింగ్ ఇస్తుంటారు. ఈ కోచింగ్ ద్వారానే వీరు పెద్దమొత్తంలో సంపాదించారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై పోలీసులు, ఐటీ అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. విదేశాల్లో ఉన్న వీరిద్దరూ వస్తే గానీ ఈ వ్యవహారం తేలేట్లు కనిపించడం లేదు.

క్రైం కౌంటర్
విజయవాడ

# బి.జే.పీ.పార్టీ మండలాధ్యక్షురాలికి ఘన సన్మానం



**ఏలూరు జిల్లా:::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** బి.జే.పీ.పార్టీ మండలాధ్యక్షురాలికి ఘన సన్మానం బి.జే.పి.పార్టీ కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ. కామినేని శ్రీనివాస్ అనుమతితో ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ప్రొద్భలంతో బి.జే.పీ.పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ ఆశీస్సులుతో కైకలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమితులైన సత్యవోలు నాగలక్ష్మి ఎన్నిక కావటం పై ముదినేపల్లి మండల బి.జే.పీ.పార్టీ హర్షం వ్యక్తపరచారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయం లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో బి.జే.పీ.పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న ముఖ్య అతిథిగా పాల్గొని ఏలూరు జిల్లా లో ని అన్ని విభాగాలలో పార్టీ కి సేవ చేస్తున్న వారిని బి.జే.పీ.పార్టీ కుల,మతాలకు అతీతంగా పార్టీ కోసం సేవచేసే వారిని గుర్తుపెట్టుకొని ఉన్నత అవకాశాలను పార్టీ కార్యకర్తలకు ఇస్తుందన్నారు. ముదినేపల్లి మండలాధ్యక్షురాలు గా 2 పర్యాయాలుగా విశేష సేవలనందిస్తూ,పార్టీ కార్యకర్తలను ఏకతాటి పై నడిపిస్తూన్న సత్యవోలు నాగలక్ష్మి కి కైకలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి రావటం గొప్పవిజయం అన్నారు. విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ బి.జే.పీ. పార్టీ కి ఏం.ఎల్.ఏ. కామినేని శ్రీనివాస్ 2 వసారి పదవిని అలంకరించి నియోజక వర్గంలో బి.జే.పీ.పార్టీ ని ముందుండి నడిపిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియచేసారు. కోటప్రోలు మాట్లాడుతూ ముదినేపల్లి మండలంలో బి.జే.పీ.పార్టీ మరింత బలపడేందుకు ముదినేపల్లి బి.జే.పీ.పార్టీ కార్యకర్తలు విస్తృత కృషి చేస్తున్నారన్నారు. సత్యవోలు నాగలక్ష్మి మాట్లాడుతూ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్,కోటప్రోలు కృష్ణ, ముదినేపల్లి మండలంలోని నాతోటి బి.జే.పీ.పార్టీ కుటుంబ సభ్యులు అందరూ తమ సోదరిగా భావించి నాకు పార్టీ పదవిని అప్పగించి నన్ను నడిపిస్తున్న బి.జే.పీ.పార్టీ కుటుంబ సభ్యులు అందరికి నమస్కారాలు తెలియచేస్తున్నానన్నారు.అనంతరం జిల్లా పార్టీకార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో బి.జే.పీ.పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న,జిల్లా అధ్యక్ష్యులు విక్రమ్ కిషోర్,మాజీ ప్రధాన కార్యదర్శి,మన్ కి బాత్ జిల్లా ఇంచార్జి కోటప్రోలు కృష్ణ,జిల్లా కార్యవర్గసభ్యులు బి.బి.వి.నరసింహారావులు ఏలూరు జిల్లా లోని వివిధ హోదాలలో వున్న బి.జే.పీ.నాయకులు,కార్యకర్తలు సమక్షంలో సత్యవోలు నాగ లక్ష్మికి దుస్సాలువతో సన్మానం చేశారు. సన్మానానంతరం సత్యవోలు నాగలక్ష్మి ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ కి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న కి, విక్రమ్ కిషోర్ కి, కోటప్రోలు కృష్ణకి,ఏలూరు జిల్లా లో వున్న బి.జే.పీ.కుటుంబ సభ్యులందరికి, ఎన్.డీ.ఏ. కూటమి నాయకులకి,కార్యకర్తలకి పేరు,పేరునా తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు

# నియోజక వర్గ బూత్ లెవల్ ఇంచార్జ్-1గా కోటప్రోలుకృష్ణ

**ఎన్.టీ.అర్. జిల్లా విజయవాడ:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** నియోజక వర్గ బూత్ లెవల్ ఇంచార్జ్-1గా కోటప్రోలుకృష్ణ కైకలూరు నియోజకవర్గం ఏం.ఎల్.ఏ. కామినేని ఆశీస్సులతో కైకలూరు నియోజక వర్గానికి,నియోజక వర్గ బూత్ లెవెల్-1- ఇంచార్జ్ గా రాష్ట్ర పార్టీ అధ్యక్ష్యులు మాధవన్ ఆదేశాలతో ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ సూచనలతొ (బి.ఎల్.ఏ-1)బూత్ లెవెల్-1గా ఓటరు జాబితా పరిరక్షకుడిగా, భారత ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ.) నిబంధనల ప్రకారం, ఓటరు జాబితాలో పారదర్శకతను పెంచేందుకు రాజకీయ పార్టీల భాగస్వామ్యాన్ని నిర్ధారించే కీలక వ్యక్తి బూత్ లెవల్ నియోజక వర్గ ఇంచార్జ్ విధులను నిర్వహించటానికి, కైకలూరు నియోజకవర్గంలో, బి.జే.పీ.పార్టీ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశాల ప్రకారంగా బి.జే.పీ.పార్టీ రాష్ట్ర కార్యాలయం లో బి.జే.పీ.పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న చేతుల మీదుగా కైకలూరు నియోజక వర్గానికి బూత్ లెవెల్ యెజెంట్-1 గా నియామక పత్రాన్ని అందుకొన్నారు.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజక వర్గంలో నాలుగు మండలాల్లో నూ ఓటర్లు నమోదును చేయించాలని తప్పొప్పులు ఉన్నయెడల వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని, ఈ ?కార్యచరణ ప్రణాళికని 30 రోజుల లక్ష్యంగా నిర్వహించాలని,అందులో భాగంగామొదటి 3 రోజులు: గ్రామ స్తాయి బి.ఎల్.ఏ.లు ఓటరు జాబితా సమగ్ర పఠనం చెయ్యాలనితదుపరి 15 రోజులు: ఇంటింటి సందర్శన చెయ్యాలని, మరియు ఓటర్ల ధృవీకరణ పత్రాలు పరిశీలించాలని,మిగిలిన రోజులలొ అభ్యంతరాల పరిష్కారం మరియు ఫారమ్-6,



7, 8 లపై పర్యవేక్షణ చెయ్యాలని, మన ఓటు - మన హక్కు! ఓటరు జాబితాలోని సవరణ లపై మండల బి.ఎల్.ఏ.లు వారి,వారి మండలాలలో గ్రామ బి.ఎల్.ఓ.లు విధిగా పత్రాలు నిర్వహించేలాచూసి, తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు అందరిని కలుపుకొంటూ బి.జే.పీ.పార్టీ ఆదేశాల ప్రకారం క్రమశిక్షణతొ పూర్తి చెయ్యాలని, కోటప్రోలు కృష్ణకి సూచించారు

# 3రోజుల పాటు జరగనున్న కొండపల్లి ఖిల్లా- బొమ్మల ఉత్సవ్..

## కొండపల్లి ఖిల్లా పూర్వ వైభవం కోసమే 'బొమ్మల పండుగ'-ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

## ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిషా





**విజయవాడ,కొండపల్లి ఖిల్లా , ఏప్రిల్ 18(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):**ఆనాటి రాజుల కళావైభవాన్ని, కొండపల్లి ఖిల్లా ప్రాముఖ్యతను భావి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ ఆధ్వర్యంలో 'కొండపల్లి బొమ్మల పండుగ'ను ఘనంగా ఏర్పాటు చేశామని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలిపారు. శనివారం కొండపల్లి ఖిల్లా వద్ద జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన పర్వత అధిరోహణ (ట్రెకింగ్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ గుర్తింపు: కొండపల్లి బొమ్మలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఆ ఖ్యాతిని మరింత పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం: 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో ఖిల్లాను అభివృద్ధి చేస్తే, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. నేటి ఖిల్లా దుస్థితికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. అభివృద్ధి ప్రణాళిక: 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఖిల్లా పునరుద్ధరణకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖిల్లాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు మరియు పర్యాటకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అల్తాఫ్ బాబా జన్మదిన వేడుకలు..

## బాబా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం పాస్టర్స్ ఫెలోషిప్..

**కొండపల్లి,ఏప్రిల్ 18(క్రైం కౌంటర్ బ్యూరోచీఫ్ సల్మాన్):** కులమతలకు అతీతంగా ప్రజా సమస్యల పై పోరాడుతూ అందరితో మమేకం అవుతూ శనివారం నాడు పుట్టినరోజు జరుపుకుంటున్నా సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా కు ఇబ్రహీంపట్నం పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా, పూలదండ తో సత్కరించి దేవుని వాక్యాన్ని బహుకరించారు.గ్రేస్ మినిస్ట్రీస్ ఫాదర్ ఎలీషా మాట్లాడుతూ అల్తాఫ్ బాబా అందరివాడని, మత



గురువులకు ఆంధ్ర సింహం లాంటివారని ప్రశంసించారు. ఆయన సేవలు ఎంతో అభినందనీయమని, ప్రభు ఆయనకి ఆయుఃరా రోగ్యాలు ప్రసాదించాలని తెలిపారు. అనంతరం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షురాలు బాలరాజు అల్తాఫ్ బాబా దేవుని ఆశీస్సులు ఉండాలని, అలాగే మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ప్రార్థించారు.

# జల ధార-జల హారతి"తో స్వచ్ఛ ఆంధ్రకు శ్రీకారం.!

## ఇబ్రహీంపట్నంలోని సంగమం వద్ద ఘనంగా నిర్వహించిన కార్యక్రమం..





**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,ఏప్రిల్ 18(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కొండపల్లి మున్సిపల్ సంఘం శనివారం ఉదయం 9 గంటలకు పురపాలక సంఘ కమిషనర్ బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రభుతా ఆదేశముల మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించే 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా"జల ధార - జల హారతి" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జల ధార - జల హారతి సందర్భంగా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద ప్రతిజ్ఞ చేసి జల హారతి కార్యక్రమం నిర్వహించారు. పవిత్ర సంగమం వద్ద మానవ హారం చేశారు. ప్రకృతిని కాపాడే విధంగా ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని, స్వచ్ఛ ఆంధ్ర -- స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రజలందరూ సహకరించాలని తెలిపారు ఎం ఎల్ ఏ వసంత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్,ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, కొండపల్లి పురపాలక సంఘ ఛైర్మన్ చిట్టిబాబు,వైస్ ఛైర్ పర్సన్ ముచ్చుకూరి శ్రీనివాస్ మరియు పట్టణ సచివాలయ, మెప్మా మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై దండయాత్రలో భాగంగా మత్తు పదార్థాలు సేవించే వారిపై ఉక్కుపాదం..

## ఇబ్రహీంపట్నం సర్కిల్లో 95మందికి పరీక్షలు-25మందికి పాజిటివ్..

## డ్రగ్స్ నిర్మూలన ధ్యేయంగా ఉక్కుపాదం మోపిన పోలీస్ శాఖ..



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏ డి సి పి, జి రామకృష్ణ పర్యవేక్షణలో ఏసిపి దుర్గారావు ప్రోత్సలంతో ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో డ్రగ్స్ పై దండయాత్ర 2.0 లో భాగంగా ఇబ్రహీంపట్నం, ముత్తవరపు కళ్యాణ మండపంలో ఇబ్రహీంపట్నం కొండపల్లి పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు సేవిస్తున్న వారిపై దృష్టి పెట్టి వారిని శనివారం నాడు 95 మందికి పరీక్షలు చేపించారు. ఇందులో 25 మందికి పాజిటివ్ వచ్చిందని వివరించారు.అనంతరం వీరందరికీ ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఏర్పాట్లు చేసి వీరికి గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది వీరు ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు అనే విషయాలు వారి నుండి వివరాలు సేకరించి గంజాయి మరియు మత్తు పదార్థాలు సప్లై చేసే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను అరికట్టేందుకు ప్రయత్నాలు చేస్తామని ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి దుర్గారావు, ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.సుబ్రహ్మణ్యం, సబ్ ఇన్స్పెక్టర్ లు సేనాపతి శ్రీనివాసరావు,భువనగిరి రాజు, రవివర్మ,చక్రధర్ రావు, సత్యవతి, మరియు ప్రభుత్వ మెడికల్ టెస్ట్ ల్యాబ్, అధికారులు ల్యాబ్ టెక్నీషియన్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్
సినిమా



# మామిడిపండు తిన్న వెంటనే ఈ పని చేస్తున్నారా?

మామిడి పండ్లలో చక్కెర శాతం, పీచు పదార్థం అంటే ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. మనం పండు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల పొట్టలోని జీర్ణరసాలు పలుచబడిపోతాయి. దీనివల్ల మామిడి పండులోని పోషకాలను శరీరం గ్రహించే వేగం మందగిస్తుంది. ఫలితంగా జీర్ణ ప్రక్రియ ఆలస్యమై ఆహారం పొట్టలో అలాగే ఉండిపోయి గ్యాస్ లేదా అసౌకర్యానికి దారితీస్తుంది. అందుకే మామిడి పండు తిన్న తర్వాత కనీసం అరగంట పాటు నీటిని ముట్టుకోకపోవడమే శ్రేయస్కరం.విరేచనాల ముప్పు..

మామిడి పండు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల కలిగే ప్రధాన ఇబ్బందుల్లో కడుపు నొప్పి ఇంకా విరేచనాలు ముఖ్యమైనవి. నీరు జీర్ణ ఎంజైమ్‌ల పనితీరును అడ్డుకోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్టలో గందరగోళం మొదలవుతుంది. ఇది వికారం లేదా కడుపులో ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. మామిడి పండులోని ఫ్రక్టోజ్ (సహజ చక్కెర) నీటితో కలిసినప్పుడు బ్యాక్టీరియా చర్య వేగవంతమై ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా ఉంది.ఆరోగ్యంగా ఉండాలంటే మామిడి పండు తిన్న తర్వాత కనీసం ముప్పై నుండి నలభై నిమిషాల వరకు వేచి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సమయంలో జీర్ణక్రియ సక్రమంగా జరిగి పండులోని విటమిన్లు ఇంకా ఖనిజాలు రక్తంలో కలుస్తాయి. ఆ తర్వాత నీళ్లు తాగడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదు. అలాగే మామిడి పండ్లను రాత్రి పూట కంటే ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం వల్ల అవి మెరుగ్గా జీర్ణమవుతాయి. పండు తినే ముందు దానిని గంట పాటు నీటిలో నానబెట్టడం వల్ల అందులోని వేడి తగ్గి



చర్మానికి ఎటువంటి అలర్జీలు రాకుండా ఉంటాయి.ప్రకృతి ప్రసాదించిన ఈ అద్భుతమైన పండును ఆస్వాదించేటప్పుడు ఈ చిన్న జాగ్రత్తలు పాటించడం వల్ల మనం ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆహారపు అలవాట్లలో క్రమశిక్షణే మనల్ని దీర్ఘకాలిక రోగాల నుండి కాపాడుతుంది. మామిడి పండు తిన్న వెంటనే నీళ్లు తాగే అలవాటు మీకు ఉంటే వెంటనే దానిని మార్చుకోండి. రుచితో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యం కాబట్టి నియమాలను పాటిస్తూ ఈ వేసవిని ఆనందంగా గడపండి. మన శరీరానికి ఏది అవసరమో.. ఎప్పుడు అవసరమో గుర్తించి మెలగడమే అసలైన విజ్ఞత.

# పరగడుపున తులసి, తేనె కలిపిన నీటిని తాగితే..



తులసిలో యాంటీ బాక్టీరియల్ యాంటీ వైరల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. మరోవైపు, తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా దొరుకుతాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ముఖ్యంగా వాతావరణం మారినప్పుడు వచ్చే జలుబు, ఫ్లూ ఇతర ఇన్ఫెక్షన్ల నుండి ఈ పానీయం ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. శరీరంలోని తెల్ల రక్త కణాల సామర్థ్యాన్ని పెంచి, వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని అందిస్తుంది.

బరువు తగ్గడానికి నిర్విషీకరణకు సహకారం శరీరంలో పేరుకుపోయిన విషపదార్థాలు అనేక అనారోగ్యాలకు కారణమవుతాయి. తులసి, తేనె నీరు సహజమైన డిటాక్స్ పానీయంగా పనిచేసి రక్తంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. ఇది శరీర మెటబాలిజం లేదా జీవక్రియను వేగవంతం చేస్తుంది, తద్వారా నిల్వ ఉన్న కొవ్వు కరగడానికి సహాయపడుతుంది. మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే, మీ రోజును ఈ పానీయంతో ప్రారంభించడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడి, ఆశించిన ఫలితాలు త్వరగా లభిస్తాయి.ఒత్తిడి తగ్గింపు.. తులసిని ఒక అద్భుతమైన 'అడాప్టోజెన్'గా పరిగణిస్తారు, ఇది మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడంలో శరీరానికి సహాయపడుతుంది. తేనెతో కలిపి దీనిని తీసుకున్నప్పుడు, ఇది శరీరంలోని కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయిలను తగ్గించి నరాలను ప్రశాంతపరుస్తుంది. దీనివల్ల రోజంతా ఉత్సాహంగా, ఏకాగ్రతతో ఉండవచ్చు. అలాగే, తులసి రక్తాన్ని శుద్ధి చేయడం వల్ల మొటిమలు తగ్గి, చర్మం లోపలి నుండి కాంతివంతంగా మారుతుంది. తేనె చర్మానికి అవసరమైన తేమను అందించి, ముఖానికి సహజమైన మెరుపును ఇస్తుంది.

జీర్ణక్రియ మెరుగుదల.. ఎసిడిటీ, మలబద్ధకం లేదా కడుపు ఉబ్బరంతో బాధపడేవారికి ఈ మిశ్రమం ఒక వరం. ఇది కడుపులోని జూం స్థాయిని సమతుల్యం చేసి జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరుస్తుంది. దీనిని తయారు చేయడం చాలా సులభం: ఒక గ్లాసు నీటిలో 4-5 తులసి ఆకులను వేసి మరిగించి, ఆ నీరు గోరువెచ్చగా అయ్యాక ఒక స్పూన్ తేనె కలపాలి. గుర్తుంచుకోండి, మరుగుతున్న నీటిలో తేనె కలపకూడదు, అలా చేస్తే తేనెలోని ఔషధ గుణాలు నశిస్తాయి. ఈ చిన్న అలవాటు మీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

గమనిక: ఈ సమాచారం సాధారణ ఆయుర్వేద సూత్రాలు, ఆరోగ్య నిపుణుల సిఫార్సులపై ఆధారపడి ఉంది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా గర్భిణీలు దీనిని ప్రారంభించే ముందు తమ వ్యక్తిగత వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.



# ఎంత గొప్పగా చెప్పారు సర్.. ప్రతి అమ్మాయికి నచ్చే సాంగ్.

విక్టరీ వెంకటేశ్ కెరీర్ లో ఎవర్ గ్రీన్ సూపర్ హిట్ మూవీ స్వర్ణ కమలం. 1988లో విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు కె. విశ్వనాథ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా, భారతీయ శాస్త్రీయ నృత్యం గొప్పతనాన్ని తెలియజేస్తుంది. ఇక ఇందులోని సాంగ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతి పాట ఓ అద్భుతమనే చెప్పాలి. అందులో కొత్తగా రెక్కలొచ్చెన. గతంలో ఈ పాటపై సిరివెన్నెల సీతారామశాస్త్రి విశ్లేషణ, ఆయన కవితా దృక్పథాన్ని, కే. విశ్వనాథ్ చిత్రాల ప్రత్యేకతలను తెలియజేస్తుంది. ఈ పాటకు అర్థాన్ని ఎంతో అందంగా వివరించారు సిరివెన్నెల. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. "కొండదారి మార్చింది కొంటెవాగు జోరు" అనే వాక్యం, ఆ వెంటనే వచ్చే "కులుకులెన్నో నేర్చింది కలికి ఏటి నీరు" అనే పదబంధం ఒక యువతి జీవితంలో ప్రేమ, స్నేహం, సాహచర్యం తీసుకువచ్చిన మార్పులను సూచిస్తాయని సీతారామశాస్త్రి వివరించారు. ఇది కేవలం ప్రేరణ కాదని, తనతో జీవితాంతం సాగే ఒక ప్రయాణాన్ని అందించే తోడును ఆమె గుర్తించిందని చెప్పారు. అయితే, స్త్రీ సహజమైన బిడియం కారణంగా ఈ భావాలను ఆమె స్పష్టంగా వ్యక్తపరచలేదని అన్నారు.వర్షపు చినుకులు బండల మీద నుండి ప్రవహించి ఏరుగా మారినప్పుడు "కులుకులు తిరుగుతూ చక్కని సెలయేటి నాట్యం లాగా మారుతుంది" అని ఆయన ప్రకృతిని కవిత్వంతో పోల్చారు. ఇది ఆ అమ్మాయి "కంటగింపు చేసింది" అని చెప్పి, మరుసటి క్షణం "కంటికి ఇంపు చేస్తుంది" అని పేర్కొనడంలో ఉన్న భావనను వివరించారు. "వెదురులోకి ఒదిగింది కుదురు లేని గాలి" అనే పంక్తిని వివరిస్తూ, గాలి వెదురులో ఒదిగినప్పుడు అది వేణునాదంగా, మధుర గానకేళిగా మారుతుందని, కానీ అంతకుముందు ఆ గాలి ఝుంఝూనిలంలా, చెవులకు హోరుగా, భయానకంగా ఉండేదని చెప్పారు. ఈ వెదురు అనేది స్నేహం, సహవాసం, స్వార్థం లేని అక్కరను సూచిస్తుందని, తన తండ్రి లేని లోటును తీర్చి, జీవితాంతం తోడుగా నిలిచే ఒక ఆధారాన్ని అమ్మాయి గుర్తించిందని ఆయన అభిప్రాయపడ్డారు.


పదాల పొందిక, ఫోనెటిక్స్, అలంకారాలు కవిత్వానికి అందాన్నిస్తాయని అంగీకరిస్తూనే, "అందమైన జిలుగులు తీసేసినా నిసర్గ సౌందర్యం ఉండాలి" అని సిరివెన్నెల చెప్పారు. అలంకరణలతో వచ్చే అందం కాకుండా, సహజ సిద్ధమైన అందం ఎంత ముఖ్యమో వివరించారు. భాషలో రాయలేని భావాలను సైతం భాషలో రాసి చూపించడమే కవిత్వం అని ఆయన తెలియజేశారు.



# వారి వల్లే వరుసగా 4 ఓటములు.. ముంబై టీంకు ఆ ఇద్దరు వద్దు.

క్రికెట్ పండుగ ఐపీఎల్ లో పోటీ ఎప్పుడూ తీవ్రంగానే ఉంటుంది. ఇక్కడ ప్రతిభ చూపిస్తేనే మనుగడ సాధ్యమవుతుంది. కానీ, గత కొంతకాలంగా పేలవమైన ఆటతీరు కనబరుస్తూ, తుది జట్టులో కనీస చోటు దక్కించుకోలేకపోతున్న ముగ్గురు భారత క్రికెటర్ల ఐపీఎల్ ప్రయాణం ఈ 2026 సీజన్ తర్వాత దాదాపు ముగిసినట్లేనని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..1. మనీష్ పాండే: భారత మిడిలార్డర్ బ్యాటర్ మనీష్ పాండే ఐపీఎల్ కెరీర్ దాదాపు ముగింపు దశకు చేరుకుందనే చెప్పాలి. 2026 సీజన్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ ఇతడిని 75 లక్షల రూపాయలకు అట్టిపెట్టుకున్నప్పటికీ, తుది జట్టులో కనీసం ఆడే అవకాశం కల్పించడం లేదు. 36 ఏళ్ల ఈ వెటరన్ ఆటగాడు తన మునుపటి ఫామ్ కోల్పోవడమే ఇందుకు ప్రధాన కారణం అని స్పష్టమవుతోంది. వచ్చే సీజన్ నాటికి అతనికి 37 ఏళ్లు వస్తాయి. కుర్రాళ్ల రాకతో 2027 వేలంలో ఏ జట్టు కూడా ఇతని వైపు చూసే అవకాశం లేదు. ఇప్పటివరకు తన కెరీర్లో 174 మ్యాచ్‌లు ఆడిన పాండే, 29.42 సగటుతో 3942 పరుగులు మాత్రమే సాధించాడు. ఇందులో అతడి అత్యధిక స్కోరు 114 పరుగులు కాగా, 1 శతకం మరియు 22 అర్ధ శతకాలు ఉన్నాయి.

2. ఇషాంత్ శర్మ: భారత జట్టు వెటరన్ ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మను ప్రస్తుత సీజన్ కోసం గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ 75 లక్షల రూపాయలకు రిటైన్ చేసుకుంది. కానీ,





ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లో కూడా అతనికి మైదానంలోకి దిగే అవకాశం రాలేదు. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ వంటి పేసర్లతో గుజరాత్ బరిలోకి దిగుతుండటంతో, 37 ఏళ్ల ఇషాంత్ సేవలు ఆ జట్టుకు ఇక అవసరం లేదని తేలిపోయింది. వచ్చే ఏడాదికి 38 ఏళ్లు దాటే ఈ సీనియర్ బౌలర్‌ను కొనుగోలు చేసేందుకు రాబోయే వేలంలో ఎవరూ ఆసక్తి చూపించరు. తన సుదీర్ఘ కెరీర్‌లో 117 మ్యాచ్‌లు ఆడిన ఇషాంత్, కేవలం 96 వికెట్లు మాత్రమే పడగొట్టాడు.3. అజింక్య రహానే: పేలవమైన ఆటతీరుతో ఇప్పటికే జాతీయ జట్టుకు దూరమైన క్లాసిక్ బ్యాటర్ అజింక్య రహానే, ఇప్పుడు తన ఐపీఎల్ ప్రయాణాన్ని కూడా కష్టాల్లో పడేసుకున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 1.5 కోట్ల రూపాయల భారీ ధరకు ఇతడిని అట్టిపెట్టుకుంది. 2025 సీజన్ నుండి కోల్‌కతా జట్టుకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ, బ్యాటర్‌గా మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. ఈ 2026 సీజన్‌లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడిన రహానే.. వరుసగా 67, 8, 8లి, 41, 28, 0 పరుగులతో 30.40 సగటుతో కేవలం 152 పరుగులు మాత్రమే చేశాడు. రాబోయే వేలంలో ఈ పేలవ ప్రదర్శన ఆధారంగా అతన్ని ఏ జట్టూ తీసుకునే సాహసం చేయదు. తన కెరీర్‌లో మొత్తంగా 204 మ్యాచ్‌లు ఆడిన రహానే 30.49 సగటుతో 5184 పరుగులు సాధించాడు. అతడి అత్యధిక స్కోరు 105 పరుగులు కాగా, 2 శతకాలు, 34 అర్ధ శతకాలు నమోదు చేశాడు.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jaganannna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In